## ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్టులను తనిఖీ చేసిన తాండూరు డిఎస్పి బాలకృష్ణారెడ్డి



జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి మార్చి 19 ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఈ రోజు తాండూర్ డిఎస్పీ బాలకృష్ణారెడ్డి బషీరాబాద్ మండల పరిధిలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను తనిఖీ చేశారు . పోలీస్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎట్టి పరిస్థితులలో అక్రమంగా యాబై వేల కన్న ఎక్కువ డబ్బును, గిఫ్ట్ ఆర్టికల్స్, ఎక్కువ మొత్తంలో గోల్డ్, మొదలైన అక్రమా లకు పాల్పడకుండా అడ్డుకట్ట వేయుటకు అన్ని ఏర్పాట్లు చేయబడిన చెక్ పోస్టులలో జాగ్రత్తగా సిబ్బంది విధులు నిర్వహించాలని సూచించారు.

## దమ్ముంటే బి ఫార్మ్ ఇవ్వండి నేను పోటీకి సిద్ధం



జనవాహిణి ప్రతినిధి :- దేశంలోని రాజకీయ పార్టీలు యువతను బి ఫార్మ్ ఇచ్చి ప్రోత్సహించాలని జర్నలిస్ట్ విశ్వ డిమాండ్ చేశారు.. యువతను రాజకీయాల్లో కేవలం కార్యకర్తల్లాగా వాడుకుంటున్నారు. తనకు దమ్మున ఏ రాజకీయ పార్టీ అయినా మల్కాజిగిరి నుండి బి ఫార్మ్ ఇస్తే హేమా హామీలను తట్టుకుని పొరాడతా నన్నారు..మేడ్చల్ లో మెడికల్, డిగ్రీ కళాశాల కోసం గతంలో ఏ ఒక్క ఎంపీ తీసుకొచ్చే ప్రయత్నం చేయలేదని అన్నారు.. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్య ఈ సెగ్మెంట్ లో పెద్ద సమస్యగా ఉందన్నారు.

## భాజపా విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం



జనవాహిణి ప్రతినిధి :- రాబోయేది మోదీ ప్రభుత్వమేనని, ఆయన చేసిన అభివృద్ధి ఏ ఇతర పార్టీలు చెయ్యలేదని, దేశం గర్వించే ఎన్నో సాహసమైన నిర్ణయాలు ఆయన తీసుకున్నారని, అందుకే దేశ ప్రజలు మరలా కేంద్ర ప్రభుత్వంలో మరల మోదీకే పట్టం కడతారని, చేవెళ్ల అభ్యర్థిగా నిలబడిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మహేశ్వరం భాజపా ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన అందెల శ్రీరాములు

, కామారెడ్డి బిజెపి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ పరిధిలో గల సికెఆర్ టీకేఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన "భాజపా విస్తృతస్థాయి కార్యకర్తల" సమావేశంలో వారు ఈ మాటలను వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వం మాయ మాటలు చెప్పి గద్దె ఎక్కడం జరిగిందని, మరల వారి యొక్క మాయమాటలు నమ్మి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థికి ప్రజలు ఓట్లు వేయరని, ఏ ప్రభుత్వమైన అధికారం చేపట్టాలన్న కార్యకర్తలు కష్టపడి ప్రజలను మెప్పిచ్చి ఓట్లు వేయిపిస్తేనే, తాము అధికారం చేపడతామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి బిజెపి శ్రేణులు అత్యధికంగా పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

జనవాహిణి ప్రతినిధి :- ఒక కాకి చనిపోతే 100 కాకులు మనోవేదనను ప్రకటిస్తు మానవతా విలువలు చాటి చెప్తున్నాయని , కానీ చివరకు కాకుల్లో ఉన్న మానవతా విలువలు మనుషుల్లో లేకపోవడం తాన మనస్సును చాలా బాధ కలిగిస్తుందని, తెలంగాణ మాజీ మంత్రి మహేశ్వరం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, బడంగ్పేట్ మున్సిపల్ పరిధిలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆమె ఈ మాటలను వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... తాజాగా కొన్ని రోజులు ముందు వరకు కేసిఆర్ కు గులాం గిరి చేసిన వాళ్లు, ప్రస్తుత కష్ట కాలంలో ఆయనకు సంఘీభావం ప్రకటించకుండా, ఎవరు స్వార్థం వారు చూసుకుంటున్నారని ఆమె అక్రోషాన్ని వ్యక్తం చేశారు. అయితే ఈ యొక్క ప్రస్తుత పరిస్థితులలో ప్రతి కార్యకర్త తన మీద ఎంత గౌరవం ఉంచి తనను ఎమ్మెల్యేగా గెలిపించారో, కెసిఆర్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థిని ఎవ్వరిని ప్రకటించిన ఆయనను అత్యధికంగా మెజార్టీతో గెలిపించి కెసిఆర్ కు గిప్టుగా మన%శీ% ఇద్దామని ఆమె పేర్కొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించిన ఎం డి ఆర్ ఫౌండేషన్.



పటాన్చెరు మార్చ్ 19( జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్) పటాన్చెరు నిత్యం సమాజ సేవలో ఉంటున్న ఎం డి ఆర్ ఫౌండేషన్ మరో అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్చెరు మండలం రుద్రారం గీతం యూని వర్సిటీ సమీపంలో మూతపడిన హెూటల్లో ఎక్కడి నుంచో వచ్చి ఒక యాచకుడు చుట్టుపక్కన వాళ్ళు ఇచ్చే తిండిని తింటూ పడుకుంటూ ఉండేవాడు, మూడు రోజుల నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు పటాన్చెరువు పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించగా, పోలీసులు వైద్యులను పిలిచి పరీక్షించగా అతను చనిపోయినట్లు ధ్రువీకరించారు. ఇతనికి సంబంధించిన వివరాల కోసం పోలీసులు వివిధ పోలీస్ స్టేషనులకు లుక్ అవుట్ నోటీసులు జారీ చేయగా, అతనికి సంబంధించిన వివరాలు ఏవి తెలియలేదు దీంతో ఎం డి ఆర్ ఫౌండేషన్ సమాచారం అందించగా మృతదేహానికి అంతక్రియలు ఫౌండేషన్ ప్రెసిడెంట్ మధు అంత్యక్రియలకు నిర్వహించడం జరిగింది. అలాగే అంత్యక్రియలకు ఫౌండేషన్ కో-ఫౌండర్ ఆర్థిక సహకారం అందించడం జరిగింది.

## బీజేపీ జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శిగా? మేఘన రవీందర్ రెడ్డి కి ఘనంగా సన్మానం



పటాన్చెరు మార్చ్ 19 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)
సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శిగా బొల్లారం మున్సిపల్ సీనియర్ నాయకురాలు టీ. మేఘన రవీందర్ రెడ్డి ఎన్నికైయ్యారు. మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనందుకు సోమవారం బొల్లారం మున్సిపల్ మాజీ మహిళా మోర్చా అధ్యక్షురాలు డి. స్రవంతి రెడ్డి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.
ఈ సందర్భంగా టీ. మేఘన రవీందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు టీ. రవీందర్ రెడ్డి,మాజీ ఎస్టీ మోర్చా అధ్యక్షులు బి. బాల్ సింగ్,నాయకులు కాళిదాసు, సురేష్, పుష్ప, ప్రవీణ్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ గూడెం గ్రామం ఎల్లమ్మ తల్లి జాతర లో పాల్గొన్న తెలంగాణ ప్రదేశ్ సోషల్ మీడియా టీం




పటాన్చెరు మార్చ్ 19 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)
సంగారెడ్డి జిల్లా, జిన్నారం మండలం, పెద్దమ్మ గూడెం గ్రామంలో జరిగిన శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతర ఉత్సవానికి హాజరైన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమ్యూనిటీ (టి పి సి సి) సోషల్ మీడియా పార్లమెంట్ ఇంచార్జ్ మహేష్ యాదవ్ నాందేడ్ కౌన్సిలర్ బొజ్జు పాటిల్ రాష్ట్ర సోషల్ మీడియా సెక్రెటరీ అబిద్ అలీ సంగారెడ్డి జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీకాంత్ నాయక్ ఆర్సిపూర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ పాల్గొని తల్లి ఆశీర్వాదాన్ని తీసుకున్నారు అనంతరం జాతర నిర్వాహకులు వారికి శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిన్నారం మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎల్లన్న గారి శివకుమార్ యాదవ్, మల్లేష్ యాదవ్, యాదగిరి యాదవ్, హనుమంత్ యాదవ్, సాయిరాం యాదవ్, భాస్కర్, చిన్న బాయ్,దిలీప్ యాదవ్, కుమార్ యాదవ్, విజయ్ యాదవ్, అనిల్ యాదవ్,వివేక్ యాదవ్, మహేష్ యాదవ్, బంటి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి అమలుకు గ్రీవెన్స్ కమిటీ ఏర్పాటుబీ జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి




సంగారెడ్డి జిల్లా మార్చ్ 19 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్) పార్లమెంట్ ఎన్నికలు 20 24 ఎన్నికల నియమావళి అమల్లో భాగంగా గ్రీవెన్స్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వల్లూరి క్రాంతి తెలిపారు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన చెక్ పోస్టుల తనిఖీల్లో పట్టుబడిన నగదును విడిపించుకోవడానికి ఈ గ్రీవెన్స్ కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు రూపాయలు 50 వేలకు పైగా నగదు తీసుకు వెళ్లేటప్పుడు సంబంధిత ధ్రువపత్రాలు తమ వెంట ఉంచుకోవాలని తెలిపారు తనిఖీల్లో రూపాయిలు 10 లక్షల పైగా పట్టుపడితే ఐటి శాఖకు సమాచారం అందిస్తామని తెలిపారు జిల్లా గ్రీవెన్స్ కమిటీ సభ్యుల ఫోన్ నెంబర్లు జ్యోతి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నెంబర్ 9281487272 జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి బాలశౌరి 6300614057 జహీరాబాద్ డివిజన్ సబ్ ట్రెజరీ అధికారి వి నరసింహ చారి 7799934149 ఎవరికైనా ఏదైనా సమస్యలు ఉత్పన్నమైతే పైన పేర్కొనబడిన అధికారులను సంప్రదించాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి తెలపడం జరిగింది

## బిజెపి పార్టీ లో వివిధ పార్టీలా నాయకులు భారీ సంఖ్యలో చేరిక



పటాన్చెరు మార్చ్ 19 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)సంగారెడ్డి నియోజకవర్గ పరిధిలోని కంది మండలం అల్లూరు గ్రామం నుండి బిజెపిలో జాయిన్ అయినా ఎం నర్సింలు, నరేష్, మహేష్, ప్రవీణ్, వంశీ, పరమేష్, రవి, శ్రీకాంత్, మరియు కాలేమ్మెల్లా గ్రామం లో నుండి గొల్ల మాణిక్యం, మున్నూరు జైపాల్, వేంకటేష్ చారి, మరియు ముఖ్య కార్యకర్తలు బీజేపీ పార్టీ లో కి ఆహ్వానించిన సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఈకార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిలు కొల్లూరి రాజశేఖర్ రెడ్డి అనంతరావు కులకర్ణి మాణిక్ రావు కంది మండల అధ్యక్షులు సదానందం చారి సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ వెంకట నరసింహారెడ్డి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## పార్లమెంట్ విస్తృత స్థాయి బిజెపి నాయకుల సమావేశం



జనవాహిని న్యూస్ (ప్రతినిధి) మార్చ్ 19
తెలంగాణ రాష్ట్రంలో దళారుల రాజ్యం పోవాలంటే మోడీ రాజ్యం రావాలిమహబూబ్నగర్ జిల్లాలో బిజెపి నాయకులతో విస్తృతస్థాయి సమావేశాన్ని కి ముఖ్య అతిథిగా పాల్గొన్న డీకే అరుణమ్మ
లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఈరోజు మహబూబ్ నగర్ లోని కాళీకాంబ కళ్యాణమండపం లో జరిగిన విస్తృత స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న మహబూబ్ నగర్ లోక్ సభ అభ్యర్థి డీకే .అరుణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో నరేంద్రమోది ని మళ్ళీ ప్రధానిని చెయ్యడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు ఒక అభ్యర్థిగా పని చెయ్యాలన్నారు, ఈసారి ప్రజల్లో మళ్ళీ ఈ ఓటు మోదీ కోసమే మళ్ళీ మోదీనే రావాలి అన్న నినాదం ఉన్నది అన్నారు ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి మాజీ ఎం.ఎల్.సి రాంచందర్ రావు, పార్లమెంట్ కన్వీనర్ పవన్ కుమార్ రెడ్డి, మాజీ మంత్రి చితరంజన్ దాస్, క్రమశిక్షణ సంఘం నాయకులు నాఘురావు నామోజీ, పార్లమెంట్ కో - కన్వీనర్ నర్సింహా గౌడ్, పార్లమెంట్ కో - కన్వీనర్ బీమ్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పద్మజా రెడ్డి, రాష్ట్ర నాయకులు శ్రీవర్ధన్ రెడ్డి, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నారాయణ్ పేట్ జిల్లా అధ్యక్షులు పగుడాకులశ్రీనివాసులు, మహబూబ్ నగర్ మాజీ జిల్లా అధ్యక్షులు వీర బ్రహ్మ చారి, వనపర్తి మాజీ జిల్లా అధ్యక్షులు రాజవర్ధన్ రెడ్డి, అసెంబ్లీ ఇంచార్జిలు పాల్గొన్నారు.

Printed, Published, Owned by P. GANGADHAR & Printed at Radhika offset printers, D.No: 14-784, Raj Towers Building (UnderGround), Kamalanagar, Anantapur (AP)-515001. RNI: APTEL/2011/40032 and Published at office D.No: 15/625 Upstair SVR Medikal shop, Raju road, Anantapur. (AP). Editor: P. Gangadhar Cell No: 9490391626, 8519970390, Email: ananthanewsdaily@gmail.com